# ఇతరముల్లైన వెనుకబడిన తరగతుల సంక్షేమం కొరకు పాటుపడే స్వచ్ఛంద సంస్థలకు సహాయం అందించు పథకం.

# (Scheme Of Assistance to voluntary organizations for the welfare of other backward classes)

**1. లక్ష్యం. (Objective)**

వెనుకబడిన తరగతుల అభివృద్ధికై పాటుపడే స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే ధనసహాయక కార్యక్రమం (Grant-in-Aid).

9వ పంచ వర్ష ప్రణాళిక కాలంలో భారత ప్రభుత్వం ఈ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఇతరముల్లైన వెనుకబడిన తరగతుల (Other backward Classes) ప్రజల విద్యా, సాంఘిక, ఆర్థిక పరిస్థితుల అభివృద్ధికై పాటుపడే స్వచ్ఛంద సంస్థల సంక్షేమ కార్యక్రమాలను ప్రోత్సహించుట ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

ఈ పథకం, స్వచ్ఛంద సంస్థల విభాగాలను, ఈ లక్ష్య వర్గాలైన (target group) - ఇతరముల్లైన వెనకబడిన తరగతుల – ఆర్థిక, సామాజిక మరియు విద్యాభివృద్ధిలో పాల్గొనేటట్లు చేయుట తమ ఆదాయవనరులను తామే కల్పించుకునే నైపుణ్యాలను మెరుగు పరచే విధంగా, లేక ఏదైనా ఒక పరిశ్రమలో లాభదాయకమైన జీవనభృతి పొందేటట్లు చేసే విధంగా ప్రోత్సహిస్తుంది. ఒక మంచి స్వచ్ఛంద సంస్థ, ధనసహాయం పొందడమే కాకుండా నిర్మాణాత్మక వృద్ధికై తోడ్పడడం ఈ పథక రచన యొక్క ముఖ్య ప్రాతిపదిక.

**2. లక్ష్య వర్గాలు మరియు ఇతరముల్లైన వెనుకబడిన తరగతుల యొక్క అర్హత ప్రమాణాలు: (Target Group and eligibility criteria of OBCs)**

దిగువన పేర్కొన్న 'ఇతరముల్లైన వెనుకబడిన తరగతుల' వారిని మాత్రమే ఎన్.జి.ఓ. లు, స్వచ్ఛంద సంస్థలు ఎంపిక చేస్తాయి.

i. కేంద్రం ప్రకటించిన 'ఇతరముల్లైన వెనుకబడిన తరగతుల' జాబితాలో ఉన్న వారినే లబ్దిదారులుగా పరిగణిస్తారు.

ii. ఈ పథకం ద్వారా లబ్ది పొందే లబ్ది దారుని తలిదండ్రుల లేక సంరక్షకుల వార్షిక ఆదాయం, లబ్దిదారుని ఆదాయంతో కలిసి, అన్ని వనరులనుండి కలిపి 1.00 లక్ష రూపాయలకు మించి ఉండకూడదు.

**3. పరిధి**

ఈ పథకం ద్వారా సహాయం పొందగలిగే స్వచ్ఛంద సంస్థలు కలిగి ఉండ వలసిన అర్హతలు మరియు నిబంధనలు దిగువన పేర్కొనబడ్డాయి.

ఈ పథకం ద్వారా సహకారాన్ని పొందడానికి, ఒక సంస్థకు ఉండవలసిన ప్రత్యేకతలు:-

i. ఒక సమగ్రమైన చట్టానికి లోబడి అధికారికంగా ఇది నమోదు చేయబడాలి. అందువలన ఇది తాను చేసే విధులకు ఒక రాజకీయ హోదా మరియు చట్టబద్ధత కలిగి వుండి, సమిష్టి భాధ్యతగా నిర్వర్తించగలుగుతుంది.

ii. ఈ సంస్థకు, తనకై ప్రత్యేకమైన పరిపాలనా విభాగం మరియు సమగ్రంగా ఏర్పాటు చేయబడిన నిర్వహణా సంఘం ఉండాలి.

iii. ఈ సంస్థ యొక్క లక్ష్యాలు మరియు ఉద్దేశ్యాలు, వాటిని నెరవేర్చే క్రమంలో చేపట్టే కార్యక్రమాల గురించి స్పష్టంగా పేర్కొనాలి.

iv. ఈ సంస్థ, తన సభ్యులతోనే ఏర్పడి, తానే ప్రజాస్వామ్య పద్ధతులలో నిర్వహించుకోవాలి. ఇతరులు జోక్యం చేసుకొనరాదు. మరియు

v. ఒక వ్యక్తిగి గానీ లేక ఒక బృందానికి గాని లాభం చేకూర్చే విధంగా ఈ సంస్థలు పనిచేయరాదు.

మంత్రిత్వ శాఖ ఇటువంటి ప్రతిష్ఠాత్మకమైన, స్థిరమైన స్వచ్ఛంద సంస్థలను గుర్తించి, ఏయే ప్రాంతాలలో 'ఇతరములైన, వెనుకబడిన తరగతుల' (ఓ.బి.సి) కు సదుపాయములు, సౌకర్యాలు అభివృద్ధి చెందలేదో, అవి గ్రామీణ ప్రాంతాలు గాని లేక సుదూర ప్రాంతాలు గాని అక్కడ ఈ సంస్థలు తమంతట తాముగాని లేక ఇతరములైన స్వచ్ఛంద సంస్థలతో గాని కలిసి పనిచేయుటకు అభ్యర్థిస్తుంది.

ఎనీక్సర్ (Annexure-II) (అనుబంధం-II) లో పేర్కొనబడిన నియమ, నిబంధనలనుసరించి గ్రాంటులు, ధనసహాయం ఈ పథకం ద్వారా, నిర్దేశింపబడిన ప్రమాణాలను పాటించిన అభ్యర్థనలకు మంజూరు చేయబడుతుంది.

**4.** <u>కార్యక్రమముల వర్గీకరణ ((Type of activities covered)</u>

అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటి సేవలను వినియోగించడం ద్వారా 'ఇతరములైన, వెనుకబడిన తరగతుల' ప్రజల నైపుణ్యాలను మెరుగుపరచి వారు తమ స్వయంకృషితో స్వయం ఉపాధి పొందడానికి ఉద్యోగులుగా గాని అభివృద్ధి చెందడానికి కావలసిన ఆర్థిక సహకారం ఈ పథకం అందజేస్తుంది.

ఎనీక్సర్ (Annexure-III) (అనుబంధం-III) లో ఆర్థిక సహాయం (Grant-in-Aid) పొందగలిగే కార్యక్రమాల జాబితా సోదాహరణంగా వివరించబడింది.

**5.** సహాయ పరిమితి (Extent of Assistance):

ప్రతి ఒక్క విషయంలో, సహాయ పరిమాణం, ప్రతిభ ఆధారంగా నిర్ణయించబడుతుంది. కానీ, ఎనీక్సర్- II (Annexure-II)లోని పేరా-6 (Para-6) నందున్న నియమ, నిబంధనలకు లోబడి ఉన్న అన్ని అంశాలకు గాని, లేక కొన్ని అంశాలకు గానీ భారత ప్రభుత్వం 90 శాతం వ్యయం భరిస్తుంది. మిగిలిన ఖర్చును సంబంధిత స్వచ్ఛంద సంస్థ, తన స్వంత వనరులనుండి వెచ్చించవలసి వస్తోంది.

ఒకవేళ, 'సామాజిక న్యాయం, అభివృద్ధి'(Ministry of Social Justice and Empowerment) మంత్రిత్వ శాఖ, సలహాదారులను నియమించుకుని, ప్రణాళికను రచించి, పర్యవేక్షించి, నిర్వహించినట్లయితే, ఆ ప్రణాళికకు అయ్యే ఖర్చును మరియు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు ఇచ్చే శిక్షణ ఖర్చు మొదలైనవి అన్నీ కూడా ఈ పథకం బడ్జెట్ (వ్యయ ప్రణాళిక) నుండి వెచ్చించవలసి ఉంటుంది.

ఏన్నీక్సర్-II (Annexure-II)

'వెనుకబడిన తరగతుల' సంక్షేమం కొరకు పాటుపడే స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వబడే 'ఆర్థిక సహాయం' (Grant-in-Aid) పథకం యొక్క నియమ, నబంధనలు.

1. ఈ పథకం 28.9.1998 నుండి అమలులోకి వస్తుంది.
2. 'వెనుకబడిన తరగతులు' అని కేంద్రం ప్రకటించిన జాబితాలోని వారై అభ్యర్థులు ఉండాలి. లబ్దిదారుల తలిదండ్రులు లేక సంరక్షకుల వార్షిక ఆదాయం లబ్దిదారును ఆదాయంతో కలిసి మరియు ఇతర ఆదాయ వనరులనుండి కలిపి కూడా, 1 లక్ష రూపాయలకు మించరాదు. అటువంటి వారే ఈ పథకం నుండి లబ్ది పొందగలుగుతారు. ఒక ప్రాంతంలోని వసతులు, సదుపాయాలు, ఉపాధి అవకాశాలు యున్నను వాటిని పరిగణనలోనికి తీసుకుని, వెనుకబడిన తరగతుల వారికి వివిధ వృత్తులు, వ్యాపారాలకు తగిన శిక్షణను ఈ పథకం ద్వారా కల్పిస్తారు. అక్కడ వృత్తి విద్యా శిక్షణ కలిగిన వెనుకబడిన తరగతుల వారి అవసరం వారికి అవకాశం, ఉన్నప్పుడు మాత్రమే ప్రతిపాదనను పరిగణిస్తారు.
3. ఈ పథకంలోని పేరా-3 (Para-3)నందు పేర్కొన్న విధంగా ఉన్న అర్హత గల సంస్థలకు/సంఘాలకు 90 శాతం ఆర్థిక సాయం అందుతుంది.
4. ఈ నూతన పథకంలోని నూతన ప్రణాళికలకు అభ్యర్ధనాపత్రం (Application form) లోని సమాచారం ఆధారంగాను మరియు రాష్ట్ర ప్రభుత్వం/కేంద్ర పాలిత ప్రాంతాలు, జాతీయ సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వాల గిరిజన సంస్థలు లేక 'సాంఘిక న్యాయం మరియు అభివృద్ధి' మంత్రిత్వ శాఖ నియమించిన ఏదైనా సంస్థ నుండి ఇవ్వబడిన నివేదికలు మరియు సిఫారసుల ఆధారంగానూ ఆర్థిక సహాయం మంజూరు చేయబడుతుంది.
5. ఈ నూతన ప్రణాళికలు కార్యరూపం దాల్చడానికి అవసరమైన అద్దె భవనాలు గాని, స్వంత భవనాలకు గాని అవసరమయ్యే ఆర్థిక సహాయం, సంస్థలకు ఇవ్వబడుతుంది. మంత్రిత్వ శాఖ ఏర్పరిచిన నిబంధనలకు లోబడి ఉన్న అంశాలకు ఇవ్వబడే ఆర్థిక సహాయం, వీటికి పదే
6. పదే ఇవ్వవలసి ఉంటుందో, వీటికి ఒకసారి ఇవ్వవలసి ఉంటుందో కలిపిన జాబితాను దిగువన పేర్కొనడం జరిగింది.
   i. ప్రణాళిక నిర్వహింపబడే భవనం యొక్క అద్దె
   ii. ఫర్నిచర్ కొనుగోలు
   iii. పరికరాలు మరియు మెషినరీ (యంత్రసామగ్రి) కొనుగోలు.
   iv. సిబ్బందికి ఇచ్చే గౌరవ వేతనాలు
   v. విద్యార్థులకు, శిక్షణలో ఉన్న అభ్యర్థులకు ఇచ్చే స్టైపండ్లు (ఉపకార వేతనాలు)
   vi. నైపుణ్యాలను మెరుగుపరచే క్రమంలో ఉపయోగించే సాధనాల వ్యయం.
   vii. రాత, కోతలకు ఉపయోగించే వస్తు సామగ్రి (స్టేషనరీ)
   viii. అత్యవసర నిధులు, టి.ఏ. (ప్రయాణ వ్యయం)/డి.ఏ (వసతి వ్యయం) మొదలైన ఖర్చులు కూడా ఈ పరిధిలోనికి వస్తాయి.